క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : పూలే, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 13న నిర్వహించనున్న పూలే అంబేద్కర్ జన జాతర, రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో జనజాతర కరపత్రాలను నాగార్జున ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహ, రవీందర్, రవి, సుదర్శన్, ప్రభాకర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాస కల్యాణం



మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని శివాలయంలో ఆదివారం స్వామివారి మాస కల్యాణం ఆలయ పూజారి జిగురు లక్ష్మీనర్సింహమూర్తి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు బొప్పని యాదగిరి, కొండ వెంకన్నగౌడ్, రవిచంద్ర, మాజీ చైర్మన్ వీరవెల్లి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

శైలజ సేవలు అభినందనీయం




శైలజను సన్మానిస్తున్న ఉద్యోగులు

నల్లగొండ టౌన్ : జిల్లాలో వివిధ హోదాల్లో, నారాయణపేట జిల్లా పరిషత్ సీఈఓగా శైలజ ప్రజలకు చేసిన సేవలు అభినందనీయమని నల్లగొండ జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన నారాయణపేట జెడ్పీ సీఈఓ శైలజ, లింగయ్య దంపతులను ఆదివారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, మేడ్చల్ డీసీఓ శ్రీనివాసమూర్తి, భూమికొలతల శాఖ ఏడీ శ్రీనివాస్, మోహన్‌రావు, గూడ వెంకటేశ్వర్లు, జి.వెంకట్‌రెడ్డి, జెల్లా శ్రీశైలం, రావిరాల నర్సయ్య, పున్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

నల్లగొండ రూరల్: పట్టణంలోని ఆర్జాల బావిలో ఆదివారం క్రోధి నామ సంవత్సరం పంచాంగాన్ని భక్తాంజనేయ సేవా సంస్థ ఫౌండర్ సిరిప్రగడ శ్రీనివాసశర్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుధాకర్, నవీన్‌శర్మ, రమణారావు, నర్సింహ, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, సైదులు, దామోదర్, జయప్రద, భరత్‌కుమార్, హరికృష్ణ, రాంబాబు, వసంత, రమణారావు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డికి ఉగాది పురస్కారం



పురస్కారం అందుకుంటున్న బుచ్చిరెడ్డి

చండూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డికి ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం రెడ్డి గర్జన సామాజిక సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి చేతుల మీదుగా బుచ్చిరెడ్డి పురస్కారం అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తితోపాటు రచనా రంగంలో చేస్తున్న కృషికి గాను ఉగాది పురస్కారం లభించినట్లు బుచ్చిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సంకెనపల్లి సుధీర్‌రెడ్డి, నావల్ల సత్యనారాయణరెడ్డి, సంతోష్‌రెడ్డి, సుమతి, శ్రీలక్ష్మి, వసంతరెడ్డి, డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, గర్జన పత్రిక ఎడిటర్ పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


23న హనుమాన్ విజయ యాత్ర

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 23న మిర్యాలగూడలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వీర హనుమాన్ విజయ యాత్ర కరపత్రాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర హనుమాన్ విజయయాత్రను శాంతియుతంగా నిర్వహించాలన్నారు. అనంతరం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు.

ప్రమాదకరంగా పాత బావులు



శివన్నగూడ ప్రైమరీ స్కూల్ సమీపంలో గల బావి



రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న పెద్ద బావి

- రోడ్లు, పాఠశాలల సమీపంలో పాడుబడిన బావులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, విద్యార్థులు
- తక్షణమే పూడ్చివేయాలని డిమాండ్

మర్రిగూడ: గ్రామీణ ప్రాంతాల్లో నాడు వ్యవసాయం చేయడం కోసం తవ్విన బావులు అనేక చోట్ల నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉండిపోయాయి. ఉపయోగంలో ఉండి రోడ్ల వెంట ఉన్న బావులకు కనీసం రక్షణ వలయాలు, సమీపంలో సూచిక బోర్డులు లేవు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు, గ్రామస్తులు ఆ దారి గుండా వెళ్లాలంటే జంకుతున్నారు. మర్రిగూడ మండల పరిధిలోని పలు గ్రామాల్లో రోడ్ల వెంట పాత బావులు దర్శనమిస్తున్నాయి. ఉపయోగంలో ఉన్నవి తక్కువ, నిరుపయోగంలో ఉన్నవి ఎక్కువ. బావులు ఉన్న ప్రదేశాల్లో హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఎదురుగా ఏదైనా వాహనం వచ్చినట్లయితే దారి ఇవ్వడం కష్టతరమవుతోంది. అజాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రమాదాల బారిన పడడం ఖాయమని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూలమలుపుల వద్ద..

మర్రిగూడ నుంచి కొండూరు దారిలో, యరగండ్లపల్లి నుంచి తిరగండ్లపల్లి గ్రామాల మధ్య, మర్రిగూడ నుంచి తూర్పుతండా వెళ్లే దారిలో, మర్రిగూడ నుంచి కిష్టరాయినిపల్లికి వెళ్లే దారిలో, రాంరెడ్డిపల్లి నుంచి తాందార్‌పల్లికి వెళ్లే దారిలో, మర్రిగూడ నుంచి చర్లగూడెం వెళ్లే దారిలో, సరంపేట నుంచి ఇందుర్తికి వెళ్లే దారిలో, శివన్నగూడ నుంచి ఇందుర్తికి వెళ్లే దారిలో, శివన్నగూడ నుంచి నర్సిరెడ్డిగూడెంకు వెళ్లే దారిలో, శివన్నగూడ నుంచి అంతంపేటకు వెళ్లే దారిలో అనేక పాత బావులు రోడ్డు పక్కనే కనిపిస్తాయి. రాంరెడ్డిపల్లిలో గ్రామపంచాయతీ సమీపంలో పాత బావి ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని సమీప ఇళ్ల వారు వాపోతున్నారు. మండలవ్యాప్తంగా 15 నుంచి 20 వరకు దారి సమీపంలో, మూలమలుపుల వద్ద ప్రమాదకరంగా బావులు ఉన్నాయి. అందులో 25శాతం బావులు ఉపయోగంలో ఉంటే 75 శాతం నిరుపయోగంగా ఉన్నాయి.

వ్యర్థాలకు నిలయం..

శివన్నగూడ ప్రైమరీ స్కూల్ సమీపంలో దారికి ఇరువైపులా పాత బావులు ఉన్నాయి. పాఠశాలలో 150కిపైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలకు నీటి కనెక్షన్ లేకపోవడంతో బాలురు బహిరంగ ప్రదేశాల్లోకే మలమూత్ర విసర్జనకు వెళ్తున్నారు. బావులకు కంచె ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరగండ్లపల్లి–యరగండ్లపల్లి గ్రామాల మధ్య గల మూలమలుపు వద్ద అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో ఆ బావికి తాత్కాలిక రక్షణ వలయం ఏర్పాటు చేశారు. మర్రిగూడ నుంచి చర్లగూడెంకు వెళ్లే దారిలో గల పాత బావిలో మండలానికి చెందిన ఓ మహిళను హతమార్చి బావిలో పడవేయగా కొన్ని సంవత్సరాల తరువాత సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఇరు గ్రామాల మధ్య ఉండడంతో మూగజీవాల కళేబరాలను, వ్యర్థ పదార్థాలను ఈ బావుల్లో పడవేయడంతో దుర్వాసన వెదజల్లుతున్నట్లు సమీప పొలాల రైతులు ఆరోపిస్తున్నారు. ఉపయోగంలో ఉన్న వాటికి రక్షణ వలయాలు, హెచ్చరిక బోర్డు, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, నిరుపయోగంగా ఉన్న బావులను తక్షణమే పూడ్చి వేయాలని వాహనదారులు, ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు జరగకుండా చూడాలి



“శివన్నగూడ నుంచి అంతంపేటకు వెళ్లే దారిలో పాత బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఉపయోగంలోకి వచ్చే బావులకు రక్షణ వలయాలు ఏర్పాటు చేసి నిరుపయోగంగా ఉన్న బావులను పూడ్చి వేయాలి. రోడ్డు కూడా అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సూచిక బోర్డు ఏర్పాటుతోపాటు రోడ్డు గుంతలను పూడ్చి ప్రమాదాల బారి నుంచి ప్రజలను కాపాడాలి.

–ఆకారపు శ్రీను, శివన్నగూడ

ఆదేశాలు జారీ చేస్తాం



“ప్రభుత్వ ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతాం. బావులు, వంతెనలు ఉన్న చోట సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఆయా గ్రామాల కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేస్తాం.

–జి.చినమునయ్య, ఎంపీడీఓ

నేడు సర్వసభ్య సమావేశం

నార్కట్‌పల్లి: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఉమేష్ తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలన్నారు. మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు పూర్తిస్థాయి నివేదికతో సమావేశానికి రావాలని పేర్కొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా గణేశ్



నార్కట్‌పల్లి : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన మునుకుంట్ల గణేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీను ఆదివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు గణేశ్ తెలిపారు.

నాడు నాటారు.. నేడు నరికారు



కేతేపల్లిలో హైవే వెంట నరికివేసిన చెట్లు

కేతేపల్లి: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా గత ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు వెచ్చించి కేతేపల్లి మండల పరిధిలో 65 నంబరు జాతీయ రహదారికి ఇరువైపులా రెండు వరుసల్లో మొక్కలు నాటి వాటికి ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. వేసవిలో ట్యాంకర్లతో నీటిని అందించారు. ఇలా రక్షించిన మొక్కలు పెరిగి పెద్దవై నేడు వృక్షాలుగా మారాయి. అయితే రోడ్డు పక్క నుంచి సమాంతరంగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు తగుతున్నాయనే కారణంతో విద్యుత్ సిబ్బంది ఇష్టారాజ్యంగా చెట్లను నరికేస్తున్నారు. ఇక్కడ కొమ్మలను కాకుండా విద్యుత్ తీగల కింద చెట్లను పూర్తిగా తొలగించారు. ముందు చూపు లేకుండా విద్యుత్ లైన్ల కింద అధికారులు మొక్కలు నాటించడం వల్ల లక్షల రూపాయల ప్రజాధనం వృథా అయిందని ప్రజలు మండిపడుతున్నారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో విద్యుత్ తీగలకు తగలకుండా మొక్కలు నాటి సంరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నకిరేకల్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



శాలిగౌరారం: గురుజాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1990–2000 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకుని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యారా శ్రీను, అరుణ, సునీత, లక్ష్మి, మమత, వెంకన్న, సైదులు, నాగేందర్, సైదులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: గురుజాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1988–89 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు మారం సంతోష్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, టి.యాదగిరి, పోచనాచారి, కృష్ణారెడ్డి, కె.యాదగిరిలను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు గుండా రాంబాబు, వేముల వెంకన్న, తాండ్రాల భిక్షమయ్య, కస్తూరి పరశురాములు, సంకటి శంకరయ్య, రామసాని వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

కేతేపల్లి: అల్లా సూచించిన బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని ముస్లిం మత పెద్ద మజీద్ మౌలానా అజీమ్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ పఠనం పూర్తి కావడంతో ఆదివారం కేతేపల్లిలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అల్లా సూచించిన మేరకు ప్రతి ఒక్కరు తమతోటి వారికి చేతనైన సాయం చేస్తూ శాంతి మార్గంలో పయనించాలన్నారు. అనంతరం మతపెద్ద మౌలానా అజీమ్‌ను ముస్లింలు ఘనంగా సన్మానించారు. టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్‌జానీ, సయ్యద్ ఇబ్రహీం, అమ్మ హఫీజ్, ఎస్‌కే.నాజం అలీ, జకీర్, హుస్సేన్ పాల్గొన్నారు.



మౌలానా అజీమ్‌ను సన్మానిస్తున్న ముస్లింలు

●సండే.. ఫన్ డే



స్థానిక పంచతత్వ పార్కులో ఆదివారం ఫన్ డే కార్యక్రమాన్ని ఆర్యన్స్ యోగా అండ్ ఫిట్‌నెస్ సెంటర్ గురూజీ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిది నుంచి 65 సంవత్సరాల వయసు గల చిన్నారులకు, మహిళలకు ఫన్ డే నిర్వహించారు. యోగా శిక్షణ పొంది బాగా బరువు తగ్గినవారికి చొక్కారపు మాధవి బహుమతులు అందజేశారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ

నేడు ఉచిత వైద్యశిబిరం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని డాక్టర్స్ కాలనీలోని శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో సోమవారం న్యూరో కేర్ విభాగంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిట్స్, పక్షవాతం, బీపీ, షుగర్, మెదడువాపు, మూతివంకర, తల తిరుగుట, స్పృహ కోల్పోవటం, వెన్నుపూస, మెడనొప్పి సమస్యలకు న్యూరో ఫిజిషియన్ డాక్టర్ అభిషేక్ వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు.

మద్దతు ధరకు కొనుగోలు చేయాలి



రైతుల సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి: రైతులు ఆరుకాలం కష్టించి పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. ఆదివారం మండలంలోని ఇనుపాముల గ్రామంలో రైతులతో సమావేశమైన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి పంటకు మద్దతు ధరతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కరువుతో పంటలు ఎండిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

పెన్షనర్స్ భవన్‌లో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

నల్లగొండ టూటౌన్ : రంజాన్ మాసం సందర్భంగా జిల్లా పెన్షనర్స్ భవన్‌లో ఆదివారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పెన్షనర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడు ఎన్. రంగయ్య, కోశాధికారి అమృతారెడ్డి, సభ్యులు ఎస్.ఆంజనేయులు, ముత్యాల కృష్ణయ్య, మారం సంతోష్‌రెడ్డి, ఎ.యాదగిరి, ఎం.వెంకట్‌రెడ్డి, జి.సత్యం, వై.వాసుదేవ్, పుల్లయ్య, రామలింగం, టీఎస్‌జీవోస్ అధ్యక్షుడు నాగిల్ల మురళి, కార్యదర్శి శేఖర్‌రెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఎఫ్ అభ్యర్థికి మద్దతుగా నిలవాలి



మాట్లాడుతున్న బీఎల్‌ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్

చిట్యాల: పేదల పక్షాన నిరంతర పోరాటం చేసే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బీఎల్‌ఎఫ్ అభ్యర్థి నూనె వెంకటస్వామికి ప్రజలంతా మద్దతుగా నిలిచి ఎన్నికల్లో గెలిపించాలని బీఎల్‌ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ కోరారు. చిట్యాలలో ఆదివారం జరిగిన బీఎల్‌ఎఫ్ భాగస్వామ్య పక్షాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. నూనె వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ బీఎల్‌ఎఫ్ అభ్యర్థి వస్కుల మట్టయ్య, ఎంసీపీఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్‌కె.నజీర్, నాయకులు పోతుగంటి కాశి, కోట జైపాల్‌రెడ్డి, మైనం నరేష్, బైరు వెంకన్నగౌడ్, గుణగంటి సత్తయ్యగౌడ్, తిరుగుమల్ల యాదయ్య, జంగయ్య, సుదర్శన్, శ్రీనివాస్‌గౌడ్, చంద్రమౌళి, రామచంద్రం పాల్గొన్నారు.

శ్రీబుగ్గ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

మర్రిగూడ: మండల పరిధిలోని అజ్జిలాపురం గ్రామంలో శ్రీబుగ్గ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తులు స్వామివారి రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎడుదొడ్ల వెంకట్‌రెడ్డి, రామిడి వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు దండేట్కర్ అనసూయఅంజయ్య, మెగావత్ లాలునాయక్, రొక్కం భాస్కర్‌రెడ్డి, యాస అమరేందర్‌రెడ్డి, పల్లె యాదగిరి, రామిడి మైపాల్‌రెడ్డి, దండేట్కర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గోడ నిర్మాణాన్ని నిలిపివేయాలి

నల్లగొండ టౌన్ : చర్లపల్లి గ్రామంలో అంబేద్కర్ జగ్జీవన్‌రామ్ విగ్రహాలు కనపడకుండా అడ్డుగా నిర్మిస్తున్న గోడను వెంటనే నిలిపివేయించాలని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల జగన్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బొడ్రాయి సాకు చెప్పి విగ్రహాలు కనపడకుండా చేయడాన్ని దళిత సమాజం ఖండిస్తోందన్నారు. ఈ సమావేశంలో రేఖల సైదులు, కర్నాటి యాదగిరి, ఈర్ల ప్రసాద్, పెరిక అంజ య్య, బొజ్జ పాండు, వేణు, ఏర్పుల శేఖర్, వజ్జరాజు, కట్టెలకుమార్, సుధీర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులతో నిర్వాహకులు

నల్లగొండ టూటౌన్ : ప్రతి విద్యార్థి తనకు నచ్చిన క్రీడను ఎంపిక చేసుకుని నిరంతరం సాధన చేయడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ అన్నారు. ఛత్రపతి శివాజీ ఫుట్‌బాల్ లీగ్స్ పోటీలను ఆదివారం ఔట్‌డోర్ స్టేడియంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులకు ఫుట్‌బాల్ పోటీల్లో శిక్షణ ఇచ్చి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం టీఆర్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణముదిరాజ్ క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొమ్మపాల గిరిబాబు, పాముల అశోక్, కోచ్ మద్ది కరుణాకర్, అంబటి ప్రణీత్, సత్య, గణేశ్, వెంకట్, సాయి పాల్గొన్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దు

నాంపల్లి : సీపీఐ కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి కానీ ప్రలోభాలకు లోబడి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పవద్దని సీపీఐ మండల కార్యదర్శి సూదనబోయిన రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని చిట్టెంపాడు గ్రామానికి చెందిన గిరిస్వామిని సీపీఐ మండల కార్యవర్గం నుంచి తొలగించామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.అంజయాచారి, మండల సహాయ కార్యదర్శి ఊరుపాక వెంకటయ్య, నేతాల రాజు, కార్యవర్గ సభ్యులు జగన్, సత్తయ్య, వెంకటయ్య, సైదమ్మ తదితరులున్నారు.

మర్రి వెంకటేశం విగ్రహం ఆవిష్కరణ



విగ్రహానికి నివాళులర్పిస్తున్న దైద రవీందర్

చిట్యాల: మండలంలోని సుంకెనెపల్లి గ్రామానికి చెందిన గుండ్రాంపల్లి–2 ఎంపీటీసీ సభ్యుడు మర్రి వెంకటేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా వెంకటేశం విగ్రహాన్ని సుంకెనెపల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశం విగ్రహానికి టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుండ్రాంపల్లి–1 ఎంపీటీసీ సభ్యుడు దుబ్బ పద్మకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, నాయకులు ఆవుల యాదయ్య, రేబాక స్వామి, మధు, ఐలయ్య, నర్సింహ, లింగస్వామి, శంకరయ్య, నాగచారి, ఊషయ్య పాల్గొన్నారు.

సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

చండూరు : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, అంతిరెడ్డి, ఈరటి వెంకన్న, బుర్కల అంజయ్య గౌడ్, ఈరగట్ల స్వామి, బల్లెం స్వామి, కొత్తపల్లి లక్ష్మమ్మ, యాదయ్య, వెంకన్న పాల్గొన్నారు.